నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం 02 డిసెంబర్ 2023 పేజీలు 8

## శ్రీశైలం డ్యాంకు స్వల్పంగా ప్రవహిస్తున్న వరద నీరు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యాంకు తుంగభద్ర జలాశయంనుంచి1,824క్యూసెక్కుల స్వల్ప వరద నీరు ప్రవహిస్తుంది.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కులు,హెచ్ఎన్ఎస్ఎస్‌కు 1,013 క్యూసెక్కులు,ముచ్చుమర్రికి 245 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైలం డ్యాం నుంచి దిగువ ప్రాంతాలకు 3,761 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం సమయానికి డ్యాం నీటిమట్టం 838. 60 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 59.7487 టీఎంసీలుగా నమోదయింది.



శ్రీశైల డ్యాంలో నీటి ప్రవాహ దృశ్యం



- శ్రీశైల క్షేత్రంలో వైభవంగా కొనసాగుతున్న కార్తీక మాసోత్సవాలు
- కార్తీక దీపకాంతులతో శోభిలుతున్న మల్లన్న సన్నిధి
- నాలుగు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శనానికి భక్తులకు అనుమతి
- శని,ఆది,సోమ వారాల్లో భక్తుల రద్దీ పెరిగే అవకాశం..
- స్వామివారి అలంకార దర్శనానికే భక్తులకు అనుమతి

# దీపం.. దివ్య తేజం..



ఊయల సేవలో స్వామిఅమ్మ వార్ల ఉత్సవ మూర్తులు



కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసోత్సవాల రద్దీ కొనసాగుతోంది. రోజువారీ భక్తుల తాకిడితో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాలు, క్షేత్ర ప్రధాన వీధులు పర్వదిన శోబితమై అలరారుతున్నాయి. ఈనేపథ్యంలో శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగురాష్ట్రాల భక్తులు సైతం పెద్దసంఖ్యలో ఉండడంతో ఉచిత,శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తజనంతో నిండిపోయాయి.ఆన్లైన్ ద్వారా స్వామివారి స్పర్శ దర్శనానికి టికెట్లు పొందిన భక్తులకు నాలుగు విడతలుగా స్పర్శ దర్శనానికి అనుమతించారు.ముందుగా పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలుఆచరించిన భక్తులు స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు.ఉదయం, సాయంత్ర వేళల్లో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి దీపారాధనలునిర్వహించుకున్నారు. దీంతో ఉభయదేవాలయ పరిసర ప్రాంతాలు కార్తీక దీపకాంతు లతో శోభిల్లాయి.శని,ఆది,సోమవారాల్లో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అందరికీ స్వామి,అమ్మ వార్ల సంతృప్తికర దర్శన భాగ్యం కలిగేలాఅధికారులు తగుచర్యలు తీసు కుంటున్నారు. ఆ మూడు రోజులు స్వామివారి అలంకార దర్శనానికే భక్తులకు అనుమతి ఇవ్వనున్నారు.

**ఆది దంపతులకు వైభవంగా ఊయల సేవ :** లోక కల్యాణం కోసం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లకు శుక్రవారం రాత్రి ఊయల సేవను వైభవంగా జరిపించారు.ప్రతి శుక్రవారం రోజు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవను నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యా ణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి,అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించారు.ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్లకు విశేషంగా పుష్పాలంకరణ,పుష్పార్చనలు జరిపించారు.పుష్పాలంకరణకుగాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.

మిగతా 2లో

### మహానంది పరిసరాల్లో
## ఎలుగుబంటి హల్‌చల్

- చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అటవీ అధికారులు
- వన్యప్రాణుల సంరక్షణ పేరుతో రోజుకు లక్షల్లో ధనార్జన



2లో

అరటి తోటలో ఎలుగుబంటి పాదముద్రలు సేకరిస్తున్న అటవీ అధికారులు

### తప్పులు లేని ఓటర్ల జాబితాను
## రూపొందించండి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్‌మీనా




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించడానికి కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్‌మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా

మిగతా 2లో

### ఓటర్ల జాబితా పై
## ప్రత్యేక దృష్టి సారించాలి

- పోలింగ్ విధుల నిర్లక్ష్యం పై బిఎల్ఓ సస్పెండ్
- ఒకే ఇంటి పై 73 మంది ఓట్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించి క్లైమ్‌లు క్లియర్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ సామూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

మిగతా 2లో



ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

సూర్య

శనివారం 02 | డిసెంబర్ 2023

# దీపం..దివ్య తేజం..

(మొదటిపేజి తరువాయి..)



శ్రీశైల ఆలయం దృశ్యం



కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

**గ్రామదేవతకు విశేష పూజలు :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహాగణపతి పూజ అనంతరం అంకాలమ్మవారికి పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన జరిపించారు.

**అన్నప్రసాద వితరణకు విరాళం :** భక్తుల సౌకర్యార్థం శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ పథకానికి గుంటూరుకు చెందిన అజయ్ కుమార్ రూ. 1,01,116 విరాళాన్ని ఏఈఓ పణీధర ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను దేవస్థానం శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

**కార్తిక కళారాధన :** కార్తిక మాసోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైలంలో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి. శుక్రవారం మొదటి కార్యక్ర మంలో భాగంగా సీతరామ మూర్తి భజన మండలి, మొలగవెల్లి గ్రామం, కర్నూలు జిల్లా వారిచే భజన కార్యక్ర మం, రెండవ కార్యక్రమాలలో భాగంగా జాతీయ సాంస్కృతిక పరిశోధన, శిక్షణా సంస్థ వారి సౌజన్యంతో ప్రఖ్యాత నాట్య కళాకారిణి ఉజ్వల, నృత్యఖని అకాడమీ, గోదావరిఖని వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

# ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటిపేజి తరువాయి..)

ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ముసాయిదా ఓటర్ల జాబి తా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫారంలు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు నోడల్ అధికారులు, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, తదితర అంశాలలో తీసుకున్న చర్యలు, అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, డీఆర్వో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులు 15,610 పెండింగ్‌లో ఉన్నాయని స్వీకరించినట్లు క్లైమ్ అన్నింటిని నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ అధికారులు, తహశీల్దార్లకు తగు ఆదేశాలు జారీ చేశామని ఎన్నికల అధికారికి వివరించారు. ఇప్పటికే 173 మంది సెక్టోరల్, పోలీస్ అధికారులను నియమించామన్నారు. నియోజకవ ర్గాల వారిగా మ్యాపింగ్ చేసిన జాబితాను పోలీస్ అధికారుల నుంచి తెప్పించుకున్నామన్నారు. నంద్యాల నియోజకవర్గంలో 29వ పోలింగ్ కేంద్రంలో ఒకే ఇంటి నెంబర్ 73 మంది ఓట్లు ఉన్న కారణంగా బిఎల్ఓ సరైన విచారణ జరపకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై బిఎల్ఓను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అంతకు ముందు వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. డిసెంబర్ 2,3 తేదీలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్ఓలు ఉదయం నుంచి సాయంత్రం తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. డిసెంబర్ 9లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అనామిలిస్ ఓట్లు, పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు. ఒకేసారి వచ్చిన దరఖాస్తుపలై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు, తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్ఓలు రిజిష్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధితులకు ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం



ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ డే పురస్కరించుకుని స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్లో రాఘవేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి హెచ్ఐవి ఉన్న పిల్లలకు, పెద్దలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీచేశారు. ఈ శిబిరాన్ని ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు.

## సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే

**ఆదోని, మేజర్‌న్యూస్ :**

బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, జెసిఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదన్ శర్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు 18వ వార్డు కౌన్సిలర్ చిన్న అధ్యక్షతన మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు అమ్మ ఒడి, వసతి దీవెన, పొదుపు మహిళలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాల బోర్డును వారు ఆవిష్కరించి, జెండాలను ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌నాయకులు నరసింహులు, కొండయ్య, ఈరన్న, కన్న, బసప్ప, నాయకులు విశ్వనాథ్, తాయప్ప, నాగరాజు, సిద్దప్ప, బొజ్జప్ప, నరసింహులు, ప్రహ్లద, పరమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర

## ఎవరి కోసం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** వైసీపీకి క్రీడలపై ఇప్పుడే ఎందుకింత ప్రేమ కలిగిందని, ఆడుదాం ఆంధ్ర ఎవరికోసమని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, కార్యదర్శి నగేష్ ప్రశ్నించారు. శుక్రవారం నగరంలోని కెకెభవన్లో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సీఎం క్రీడాకారులకు వైఎస్సార్ ప్రోత్సహక బహుమతులు ఇస్తామని చెప్పి ఏళ్లు గడిచిపోయినా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. జిల్లాలో క్రీడాకారుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సరైన క్రీడా మైదానాలు లేక క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆడుదాం ఆంధ్రలో పాల్గొనే క్రీడాకారులకు దుస్తులు, క్రీడా సామాగ్రి, రవాణా ఛార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రీడలకు ప్రతి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మైనా, హుసేన్‌బాష, వీరేష్, శిరీష, ప్రకాష్, రంగప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించండి

(మొదటిపేజి తరువాయి..)

యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబతాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతయుతంగా కృషి చేయాలన్నారు. ఈ అంశంలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. జిల్లా కలెక్టర్ జి. సృజన మాట్లాడుతూ 18,19 యువ ఓటర్ల నమోదు చర్యలు తీసుకుంటామన్నారు. వీడియాలో వచ్చిన కథనాలకు సంబంధించి నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించం జరిగిందన్నారు. 2, 3వతేదీల్లో జిల్లావ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్‌డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, ఈఆర్‌ఓలు మల్లికార్జునుడు, రమ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# మహానంది పరిసరాల్లో ఎలుగుబంటి హల్‌చల్

**మహానంది మేజర్‌న్యూస్:** అటవీ అధికారులు వన్యప్రాణుల సంరక్షణ పేరుతో, అటవీ సంరక్షణ పేరుతో ప్రతినిత్యం లక్షల రూపాయల టోల్‌గేట్‌ల రూపంలో వసూలు చేస్తున్నారే తప్ప వన్యప్రాణుల సంరక్షణను గాలికి వదిలేశారన్న ఆరోపణలు కోకొల్లలుగా వస్తున్నాయి. గత ఐదు నెలలుగా మహానంది పరిసర ప్రాంతాలలో ఎలుగుబంట్లు హల్‌చల్ సృష్టిస్తున్నా వాటి సంరక్షణ ఏ అటవీ అధికారులకు పట్టలేదా అంటూ ప్రజలు తమదైన శైలిలో తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. మనుష్యుల ప్రాణాలు హరిస్తే తప్పా వాటిపై చర్యలు తీసుకోరా అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. మహానంది గ్రామ, దేవాలయ పరిసర ప్రాంతాలలో వారం, పదిరోజులకోసారి ఎలుగుబంటి ప్రజల కంటపడుతూ ప్రజలను, భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నా అటవీ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అటవీ అధికారులు కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని మహానంది క్షేత్రం అభివృద్ధి చెందినప్పటి నుండి ఇక్కడ హోటళ్లు, వ్యాపార సముదాయాలు వెలసి వున్నాయని వాటి వ్యర్థాలు అటవీ పరిసర ప్రాంతాలలో వేసినా ఎన్నడూ జన సంచారంలోకి వన్యప్రాణులు రాలేదని ఎండా కాలంలో కేవలం బ్రహ్మగుండం వద్దకు వచ్చి నీరు త్రాగి వెళ్లేవని పెద్దలు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఎలుగుబంటి గ్రామాలలో సంచరిస్తూ ప్రజలను భయపెడుతున్నా అటవీ అధికారులు మాత్రం ఆ వ్యర్థాల కోసం ఎలుగుబంట్లు గ్రామాలలోకి వస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందంటూ విమర్శిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం మహానంది గ్రామంలో ఈశ్వర్ నగర్, పార్వతీ నగర్ కాలనీల సమీంలోని అరటి తోటలలో సంచరిస్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేసింది. దానికి స్పందించాల్సిన అటవీ అధికారులు కేవలం అడుగులను గుర్తిస్తూ ఫొటోలు తీసుకున్నారే తప్ప దానిని గ్రామాలలోకి రాకుండా నియంత్రించాల్సిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలుతమదైన శైలిలో విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు ఎలుగుబంటి సంచాంపై తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాల, మూగజీవుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ పేరుతో కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల పరిధిలోని అటవీ మార్గంలోకి చేరుకోగానే భారీ స్థాయిలో వాహనాల నుండి టోల్‌గేట్‌లు వసూలు చేస్తున్న నిధులతో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ అధికారులు ఏమాత్రం స్పందిస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బిర్రుప్రతాప్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



బిర్రుప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** గత నెల 25, 26వతేదీల్లో తిరుపతి నగరంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం, ఎంపీటీసీల సంఘం, జడ్పీటీసీ సంఘాల జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో రెండోసారి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బిర్రు ప్రతాప్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో బిర్రు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తన పని తీరుపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎనుకున్న కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కంటే మెరుగ్గా రాజకీయాలకు అతీతంగా రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తూ స్థానిక సంస్థల బలపేతానికి, ప్రజాప్రతినిధుల హక్కుల కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

## విద్యార్థులకు ఓటు నమోదు పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మార్వో

**పాములపాడు మేజర్ న్యూస్ :** రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నారాయణరెడ్డి డిగ్రీ కళాశాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఓటర్ నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రత్న రాధిక విద్యార్థులకు ఓటర్ నమోదు, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, ఎన్ వి ఎస్ పి పోర్టల్ ద్వారా ఓటు నమోదు గురించి తెలుసుకోవడమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యా లయం, బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు. 3,4 తేదీలలో ఏవైనా తప్పులు లేకపోతే ఓటర్ లిస్టులో పేరు ఉందా లేదా అని సరిచూసుకోవాలన్నారు ఏవైనా తప్పులు ఉంటే తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ , రెవెన్యూ సిబ్బంది. కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నివారణ కంటే నిరోధన ముఖ్యం

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ మనిదీప్, డాక్టర్ మధుప్రీతి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తామ చేస్తున్న సహాయ కార్యక్రమాల గురించి చెప్పారు. 50మంది విద్యార్థులకు పైగా రూ.20వేల నగదు నిచ్చి మంచి పోషకాల కోసం శ్రమపడుతున్న విషయం గురించి వివరించారు. ఎయిడ్స్ గురించి ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తే ఎంతవరకు ఎయిడ్స్‌ను కట్టడి చేయవచ్చు అని చెప్పారు. కళాశాలలో కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌పరంగా విద్యార్థులకు అవగాహన కల్పించే ఒక మంచి అవకాశం తెలిపారు. డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారి బాల్య వయస్సులో ఎయిడ్స్ తీవ్రత ఇంత తక్కువగా ఉండేదో తెలిపారు. హెచ్ఐవి రోగులను చులకనగా అంటరాని వాళ్లలా చూడరాదన్నారు. ఎయిడ్స్ మన శరీరంలోని సిడి ఫోరెస్సని నాశనం చేస్తాయని తెలిపారు. ఎయిడ్స్ మన రోగ నిరోధక శక్తిపై ఎలా ప్రభావం చూపుతుందో వివరించారు. డాక్టర్ మధుప్రీతి మాట్లాడుతూ హెచ్ఐవి మానవ రోగ నిరోధక శక్తిపై ఎలా ప్రభావితం చేస్తుందో తెలిపారు. ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ అవగాహన లేకనే చాలామంది ఎయిడ్స్ బారిన పడ్డారన్నారు. ఎయిడ్స్ బారినపడ్డ 30మంది రోగులకు పోషకాహారంకై సహకరిస్తుందని తెలిపారు. పోషకాహారం కొరకు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా ఎంతో ఉందన్నారు. కళాశాల అధ్యాపకురాలు శ్రావణి మాట్లాడుతూ బాల్య కాలంలో ఎయిడ్స్ గురించి ఎవరూ మాట్లాడే వారు కడా కాదని కాని ఈనాటి కాలంలో అవగాహన సదస్సులు ఎక్కువ అయ్యాయన్నారు. అనంతరం అతిథులను సత్కరించారు.


మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

## డ్రైనేజీ సీసీ రోడ్ల నిర్మాణం కోసం భూమి పూజ



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ 26వ వార్డు విఠల్ నగర్ లోని సవరమ్మ గుడి దగ్గర 55 లక్షల వ్యయంతో డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం కోసం భూమి పూజ ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దండు లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు అన్ని వార్డులలో చేపడుతున్నామని, ప్రాధాన్యత క్రమంలో అన్ని వసతులు సమకూరుస్తున్నామన్నారు. ప్రజలు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంఘాల సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తిరుపాలు, భాస్కర్ రెడ్డి, అల్లం భాష, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ క్యాంపెనింగ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### – ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్

**ఆదోని మేజర్‌న్యూస్ :** ఈనెల 2,3వ తేదిల్లో జరిగే స్పెషల్ క్యాంపెనింగ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ సమ్మర్ రివిజన్ 2024లోభాగంగా, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 256 పోలింగ్ బూత్ కేంద్రాల్లో బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, అధికారులు అందుబాటులో ఉండి 01.01.2024తేది లోపు 18, 19 సంవత్సరాలు కలిగిన నూతన ఓటరు నమోదు ప్రక్రియ, ఫోటో, సిమ్లారీ, డెమోగ్రఫీ కల్లీ ఎంట్రీస్ సంబంధించి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే వారు నోటీస్ ద్వారా ఏ చిరునామా సంబంధించి ఓటు హక్కును వినియోగించుకుంటారో వారి వివరాలను తీసుకోవాలన్నారు. ఓటరు కార్డులో ఏవైనా తప్పులుంటే సరి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఫారం 6,7,8 దరఖాస్తు చేసుకున్న వారి స్టేటస్‌ను తెలుసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాలికల మదరసకు రూ. 10వేలు విరాళం


మజీద్ బృందానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసీపి నాయకులు

**జూపాడుబంగ్లా మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో బాలికల మధరసకు వైయస్ఆర్‌సీపి నాయకులు ఎన్.యల్లారెడ్డి రూ.10వేలు విరాళం అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. మధరసకు వారు తెలిపిన వివరాల మేరకు 80 బన్నూరు గ్రామంలో బైరెడ్డి నగర్‌లో వున్న రోషన్ మజీద్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న ముస్లిం బాలికల మధరస కొరకు తనవంతుగా యల్లారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారని వారు అన్నారు. ఈ మొత్తాన్ని వైసీపి నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ రమణారెడ్డి, సాంబ, రాజేష్, అంజి, సామేలు, శ్రీను, బాలు, బాలకృష్ణ, శంకర్, పుల్లయ్యలు అందజేశారని రోషన్ మజీదు వారు తెలిపారు. మధరసా నిర్మాణానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసిన యల్లారెడ్డి కుటుంబానికి అల్లాహ్ తోడుంటారని వారు ఆకాంక్షించారు.

**ADONI MUNICIPALITY**

**e-Procurement Short Tender Notice**

**Roc. No.28/2023-24-E1** **Dated:01-12-2023.**

Invites Tender Notice under General Funds

Downloading Start date and Time: 02-12-2023 @10.00 AM

Down loading End date and Time: 05-12-2023 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on **www.tender.apeprocurement.gov.in. or Cell No.9849906650**

**Commissioner**
**Adoni Municipality.**



## లారీ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల నుండి డోన్ కు పోయే రహదారిలో గల హరి పాలిష్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు దాటుతుండగా లారీ డీ కొని బండారు రంగస్వామి అనే ఆటో డ్రైవర్ మృతి చెందాడు. వివరాలు మేరకు బేతంచెర్ల పట్టణానికి చెందిన బండారు రంగస్వామి (53) ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు.అయితే గురువారం రాత్రి పని నిమిత్తం వెళ్లి హరి పాలిష్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు దాటుతుండగా ఏ పి 39 టిజెడ్ 2577 అనే నెంబర్ గల లారీ డీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బేతంచెర్ల సి హెచ్ సి తరలించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా కొలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏ ఎస్ ఐ లింగమయ్యా సంఘటన స్థలానికి చేరుకొని బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విశ్రాంత నర్సు రాధమ్మ మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కేరళకు చెందిన నర్సు వృత్తి రీత్య ఆత్మకూరు ప్రాంతానికి వచ్చి విశేషంగా వైద్య సేవలందించి అంద రి మన్ననలు పొందిన రాధమ్మ (86) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కేరళకు చెందిన రాధమ్మ నర్సుగా ఆత్మకూరు ప్రాంతంలో విధులు నిర్వహించేది. మహిళలకు గర్భర దాల్చాలన్నా, కాన్పులు చేయాలన్నా రాధమ్మే కేరాఫ్‌గా నిలిచి ఆత్మకూరు డివిజన్‌తో పాటు నందికొట్కూరు డివిజన్ , ఇతర ప్రాంతాల నుంచి ఆమె వద్దకు వచ్చేవారు. రాధమ్మ పేరుకే నర్సు కాని ఆమె అందించే వైద్యసేవలకు ప్రతి ఒక్కరు డాక్టర్ రాధమ్మగా పిలిచే వారు. ఎంతో మంది పెద్ద పెద్ద డాక్టర్లు ఉన్నప్పటికి రాధమ్మ వద్దకే మహిళలు ఎక్కువగా వైద్యసేవలు పొందే వారు. సామాజిక సేవా భావం కలిగి తక్కువ ఖర్చుతో వైద్యసేవలందిచడమే కాకుండా పేదవారికి ఉచిత కాన్పులు, వైద్య సేవలందించేది. ఎంత కష్టకాన్పు అయినా సరై ఆమెకు ఉన్న అనుభవంతో మామూలు కాన్పులు చేసి ఎంతో మంది తల్లి బిడ్డలకు ప్రాణబిక్షపెట్టారని, అలాంటి నర్సును కోల్పవడం పట్ల పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి చెందుతూ ఆమె సేవలను కొనియాడారు. రాధమ్మ అంటే తెలియని వారంటూ ఎవ్వరూ ఉండరని, ఆమె అందించిన సేవలు మరువలేనివని, అమ్మగా పిలిచే నర్సమ్మ ప్రతి పట్ల పలువురు సంతాపం తెలుపుతు అశ్రునివాళులర్పించారు.

## అవినీతికి అవకాశం లేని ప్రభుత్వం వైసీపీనే


కార్యక్రమం నిర్వహిస్తున్న వైసీపి నాయకులు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఎక్కడా కూడా లంచాలకు తావు లేకుండా పాలన అందించడం జరుగుతుందని బండి ఆత్మకూరు మండల వైయస్ఆర్‌సీపి నాయకులు తెలియజేశారు. శుక్రవారం మండలంలోని సింగవరం గ్రామ సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి, పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు బేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వమని ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దళారి వ్యవస్థకు స్వస్తి చెప్పి నేరుగా లబ్దిదారుల ఖాతాలలో సంక్షేమ పథకాల నిధులను బదిలీ చేయడం జరుగుతుందన్నారు. మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు అవసరమైన పత్రాలను అందించడం జరుగుతుందని అలాంటి వాలంటీర్ వ్యవస్థపైన ప్రతిపక్ష పార్టీవారు నిందారోపణలు చేయడం తగదన్నారు. ప్రజలందరు గత ప్రభుత్వ పరిపాలనను ప్రస్తుత జగనన్న పరిపాలనను గమనిస్తున్నారని తెలియజేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ మొడిమేల పుల్లారెడ్డి, ఎంపీటీసి వెంకట రామయ్య, మాజీ సర్పంచ్ గురువయ్య, సుబ్బయ్య, సోమయాజుల పల్లె చక్రపాణి, దాసరి పుల్లయ్య, మహబూబ్ బాష, శ్రీనివాసులు, తిరుపతయ్య, రామాపురం కోటేశ్వరుడు, ఈర్నపాడు యర్రం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసి భాస్కర్, వైయస్ఆర్‌సీపి నాయకులు, కార్యకర్తలు, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, పంచాయితి సెక్రటరీ సుజాత, వెలుగు సీసి సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హత్య వెనుక ఎవరు..?

- అంత కిరాతకంగా చంపాల్సిన అవసరం ఏమిటి..
- హంతకుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు
- అన్ని కోణాలలో పోలీసులు విచారణ

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో తెల్లవారకముందే ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన వెనుక ఎవరి హస్తం ఉంది..? ఈ హత్య వెనుక ఎవరు ఉన్నారు..? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామంలో హత్య జరగడంతో గ్రామంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. చాలా సంవత్సరాలు తరువాత హత్య జగడంతో ప్రతిరోజు కష్టపడి కూలీ, నాలి చేసుకొని జీవనం సాగిస్తున్న ఆ యువకుడిని అంత కిరాతకంగా చంపాల్సిన అవసరం ఏమిటని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మృతుడి పెళ్ళై మూడు సంవత్సరాలలో ఇద్దరు ఆడపిల్లలు చిన్నపిల్లలు కావడంతో దానికితోడు కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబానికి ఆ యువకుడే పెద్దదిక్కై కుటుంబాన్ని నెట్టుకుంటూ వస్తున్న సమయంలో ఈసంఘటన జరగడం ఆ కుటుంబానికి తీరనిలోటు మిగిలింది. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో హత్య జగడంపై పోలీసులకు సవాలుగా మారింది. దీనితో రెండురోజులపాటు పోలీసులు హంతకులకొరకు డియస్‌పి సీతారం ఆధ్వర్యంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం యస్‌ఐలు సిఐ ఎర్రిషావలి ఆధ్వర్యంలో అన్ని కోణాలలో విచారణ చేపడుతున్నారు. అటు అక్రమ సంబంధం వల్లా.. లేకా ఆ యువకుడి ఎదుగుదల ఓర్వలేక.. అనే కోణాలలో పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే కర్ణాటక, కోసిగి గ్రామానికి చెందిన అనుమానితులను కూడా పోలీసులు రెండురోజులపాటు విచారణ చేస్తూనే ఉన్నారు. అయినప్పటికి ఇప్పటివరకు పోలీసులకు ఎలాంటి క్లూ దొరకకపోవడంతో ఈ కేసు పోలీసులకు పెద్ద సవాలుగానే మారేటట్లు ఉందని చెప్పవచ్చు. చివరికి ఏమి జరుగుతుందో ఎవరిని అరెస్టు చేస్తారో.. ఎందుకు చంపారో.. గ్రామాస్తుల అనుమానాలను పోలీసులు త్వరగా తేల్చాల్సిన సమయం కూడా ఉంది.

సూర్య

శనివారం | 02 డిసెంబర్ 2023

# తిక్కారెడి దమ్ముంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేయి

- రచ్చుమర్రిలో ఏపి వై నీడ్స్ జగన్
- నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఉన్నాయి
- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** ప్యాలకుర్తి తిక్కారెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఇండిపెండేంట్‌గా పోటీ చేయాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో వైసీపీ మండల ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపి వై నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ జెండాను అవిష్కరించారు. రెండు సచివాలయాల పరిధిలో ఉన్న రూ.37 కోట్లకు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరం సభలో ప్యాలకుర్తి తిక్కారెడ్డికి టిక్కెట్ రాదనే



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అనుమానంతో నన్ను ఇండిపెండేంట్‌గా పోటీ చేయాలని విసిరారు కదా, నేను కూడ సీఎం జగన్‌తో మాట్లాడి అన్న నేను ఇండిపెండేంగ్ పోటీ చేసి వచ్చి వైసీపీ జెండాను ఎగురవేస్తానని చెప్పి బరిలో నిలుస్తానని, నీకు దమ్ముంటే టీడీపీ తరుపున ఎవరు బరిలో లేకుండా చంద్రబాబుతో చర్చించి రా ఇద్దరు పోటీలో నిలుద్దామని మీడియా ద్వారా తెలియజేస్తున్నానన్నారు. నా వెంట అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు నిండుగా ఉన్నాయన్నారు. ఎవరు నిలిచిన విజయం నాదేనని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజల వద్దకు చెప్పి మాయ మాటలు మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, వారి మాటలు ఎవరు నమ్మకూడదన్నారు. సంక్షేమ పథకాలు అన్నివర్గాలకు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నాల్గవ సారి కూడ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మణిమంజిరి, ఈఓఆర్‌డి ప్రభావతి, ఎస్.ఐ కిరణ్, వైసీపీ నాయకులు వెంకోబ, రోగెప్ప, బొజ్జప్ప, రవిరెడ్డి, హోటల్ నారాయణ, పెద్దయ్య, న్యాయవాది విజయ్‌కుమార్, లక్ష్మయ్య, రాజు, శ్రీనివాసులు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటలకు నీటిని వాడుకుంటే తప్పేముంది

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని సింగరాజు పల్లె గ్రామంలోని గంగిరేగు చెరువులో నిల్వవున్న నీటిని చెరువు క్రింద సాగుచేసి ఎండుతున్న పంటలకు ఆ నీటిని వాడుకుంటే తప్పేముందని గ్రామానికి చెందిన రైతులు నాగలక్ష్మి రెడ్డి, తిమ్మారెడ్డి, బక్కన్న, ఆనందరావులతో పాటు పలువురు రైతులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ 14 ఏళ్ల క్రితం చెరువు నిర్మాణానికి దాదాపు 420 ఎకరాల ఆయకట్టు భూమి ఉందన్నారు. ప్రస్తుతం చెరువు క్రింద సాగుచేసిన వరి, మినుము పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని అన్నారు. ఆ చెరువు నీటిని ఎండుతున్న పంటలకు ఆ నీటిని వాడుకుంటుంటే కొందరు రాద్ధాంతం చేసి అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పంటలు కోత దశలో ఉన్నాయని ఆ పంటలకు నిరునిచ్చి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## నన్నూరులో వై ఏపీ నీడ్స్ జగన్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిధులుగా వైసీపీ మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి, ఎంపీపీ తిప్పన్న, సచివాలయాల కన్వీన్ లోటరీబాష హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్



మాట్లాడుతున్న చెన్నారెడ్డి

తన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్నారన్నారు. అందుకోసం మరోసారి జగన్‌కు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్రహ్మయ్య, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గోరంట్ల మాధవస్వామి ఆలయం సందర్శన



ధర్మకర్తల మండలి సభ్యులతో మాట్లాడుతున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో వెలసిన గోరంట్ల మాధవస్వామి ఆలయాన్ని శుక్రవారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం.రామాంజనేయులు సందర్శించారు. ఆలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ నెల 23న జరిగే వైకుంఠ ఏకాదశి కార్యక్రమం గురించి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ధర్మకర్తల మండలి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న గోశాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు.

## చంద్రబాబు, లోకేష్‌లను విమర్శించే స్థాయి వెల్లంపల్లిది కాదు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చంద్రబాబు,లోకేష్‌లను విమర్శించే స్థాయి వెల్లంపల్లిది కాదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్లంపల్లి మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని చేయని తప్పులు చేశారన్నారు. వైశ్యులకు చేసిన మేలు ఏమిటని ప్రశ్నించారు. వైశ్యులను ఈ ప్రభుత్వం అణచివేతకు గురిచేసిందన్నారు. అధికార పార్టీ అండ చూసుకొని వైశ్య సోదరులకు కీడు తలపెడతే చూస్తూ ఊరుకోమన్నారు. ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. వైశ్యులకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు వైశ్యులు ముందుకు రావాలన్నారు.

## రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- 33వ వార్డు ఇందిరమ్మ కట్ట నుండి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ
- మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరి చరిత రెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 33వ వార్డ్ ఇందిరమ్మ కట్టనుండి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశాల మేరకు బాబు షురిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటిటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్ వి రామకృష్ణ, 33 వ వార్డ్ ఇంచార్జి గోపి కృష్ణ,కల్లూరు మాజీ



ఎంపీపీ వాకటి మాదేష్, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్,లక్ష్మీ రెడ్డి,పోలి రెడ్డి,అల్లిపీరా,పవన్ కుమార్, శేష సాయి, రాఘవేంద్ర ఆచారి,రాష్ట మైనారిటీ నాయకులు మౌలాలి,అర్బన్ నాయకులు ధనుంజయ, మైనారిటీ నాయకులు దొడ్డిపాడు బాషా,ఖాజా మియా, ఖాజా హుస్సేన్, మున్న, సులేమాన్ మరియు క్లస్టర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తప్పుడు ధృవీకరణలతో ఉద్యోగాలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు సమర్పించి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఆరుగురిపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్



ఫిర్యాదు చేసినట్లు చూపిస్తున్న సతీష్

శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తప్పుడు ధృవీకరణలతో ఆరుమంది వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వారిపై ఏపీ లోకాయుక్తలో ఫిర్యాదు చేసి రెండేళ్లు పూర్తయిందని ఈకేసులో విచారించి చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశాలు జారీ చేసి 20నెలలు కావస్తున్నా విచారణ చేయడంలో కులవివక్షత చూపుతున్నారన్నారు. ఓసీ, బీసీ కమ్యూనిటీకి చెందిన ఉద్యోగులపై నేటికి విచారణల పేరుతో కాలయాపన చేస్తూ తప్పుడు కులధృవీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తునన వారికి సహకరిస్తున్నారని ఇలా ఏయడం ఎంతవరకు సబబు అన్నారు. త్వరితగతిన విచారించి చర్యలు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని కర్నూలులోని ఏపీ లోకాయుక్తకు మరోమారు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రబీలో వరిపంట వేసుకోవద్దు

- బోరు ఉన్న రైతులు ఆరుతడి పంటలు వేసుకోండి
- రైతులకు మండల వ్యవసాయాధికారి సూచన

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు రబీ సీజన్‌లో వరిపంట వేసుకోవద్దని మండల వ్యవసాయ



రైతులకు సూచనలిస్తున్న మండల వ్యవసాయ అధికారి స్వాతి

అధికారి స్వాతి సూచించారు. జలవనరుల శాఖ ఆదేశాల మేరకు నీటి నిల్వలు జలాశయాలలో సరిపడలేనందువలన తెలుగుగంగ కేసీ కెనాల్ ఆయకట్ట రైతులు వరిపంట సాగు వేయడం విరమించుకోవాలని సూచించారు. ఇందుకోసం మండలంలోని ఈర్నపాడు, కడమల కాలువ గ్రామాలలో రైతులతో గ్రామస్థాయి సలహా సమావేశం నిర్వహించారు. రైతులు నారుమళ్లు, వరినార్లు కానీ వేసుకోకూడదని, బోరువున్న రైతులు కేవలం ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచనలిచ్చారు. అదే విధంగా వాతావరణ శాఖ సూచనల మేరకు ఈనెల 4,5 తేదీలలో భారీ వర్షాలు వున్నాయని రైతులు కోసిన పంటను వర్షం నుండి కాపాడుకోవాలని అలాగే వరిపంట కోతను త్వరగా ముగించుకోవాలని రైతులకు పలు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి రాగాల రమణ, భాస్కర్, గ్రామ వ్యవసాయ అధికారి సామ్రాట్, రైతులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములపై హక్కు కల్పించినది వైకాపానే

★ 20 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన జగనన్న

★ ఎమ్మెల్యే చేతుల మీదుగా హక్కు పత్రాలు పంపిణీ

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఏళ్ల తరబడిగా ప్రధాన సమస్యగా వున్న అసైన్డ్ భూముల యాజమాన్య హక్కులను కల్పిస్తూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఓ సమావేశ భవనంలో యాజమాన్య హక్కు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు 20 ఏళ్ల క్రితం ప్రభుత్వాలు భూ పంపిణీ చేసిన వాటిక్రయ విక్రయాలు చేయకుండా నిలిపివేశారని, ఇది గుర్తించిన వైకాపా ప్రభుత్వం రైతులకు పట్టా భూములుగా మార్చి వారి వారసులకు కూడా హక్కు కల్పించే చర్యలు చేపట్టిందన్నారు. రైతులపై ఎంతో చిత్తశుద్ధితో ఉన్న ప్రభుత్వం రైతు భరోసాకింద 13 వేలు పెట్టుబడి నిధి అందిస్తూ, రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్న ఘనత చాటుకున్నామన్నారు.



పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి

అంతేకాక పంట నష్టపోయిన రైతులకు భీమా వర్తింపచేసి పరిహారం అందించడం జరుగుతుందన్నారు. రైతులకు ఇంత చేస్తున్న జగన్న ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ కుమార్, తహశీల్దార్లు ఆంజనేయులు, నిత్యనందరాజు, డిప్యూటీ తహశీల్ధార్ గురురాజా రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు...

## – ఒక బిఎల్ఓ సస్పెండ్

## – అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితాలో సవరణలు, నమోదుకు సంబంధించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇరువురు తహశీల్దార్లకు షోకాజ్ నోటీసులు, నంద్యాల పట్టణంలోని 29వ పోలింగ్ కేంద్ర బిఎల్ఓను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదేశాలు జారీ చేశారు. నంద్యాల, దొర్నిపాడు మండలాల్లో ఒకే ఇంట్లో 10ఓట్లకు మించి ఉన్న కుటుంబాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తొలగింపుకు తగు చర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ వహించిన సంబంధిత నంద్యాల నంద్యాల మండల తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, దొర్నిపాడు మండల తహశీల్దార్ జయప్రసాద్‌లకు సంజాయితీ కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 29వ పోలింగ్ బిఎల్ఓ పెద్ద నాగమల్లేష్ ఒకే ఇంటి నెంబర్‌లో 73మంది ఓట్లు ఉన్న కారణంగా బిఎల్ఓ సరైన విచారణ జరపకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ శుక్రవారం తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



మెడికల్ క్యాంపు పరిశీలిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రామ గిడ్డయ్య అన్నారు. మండలంలోని లక్ష్మీపురం యూపీహెచ్‌సీ తనిఖీ చేశారు. పెద్దటేకూరు గ్రామంలో జరుగుతున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అవసరమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన అన్ని రకాల మందులు అందించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కాచి చల్లారిన నీటిని తాగాలన్నారు. అదే విధంగా ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. యాపర్లపాడు గ్రామంలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# అరాచక పాలనను అంతమొందిద్దాం

## – మాజీ ఎమ్మెల్యే బుడ్డా

## – ఇందిరానగర్‌లో భవిష్యత్తుకు కార్యక్రమం



టిడిపి చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తున్న మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తు అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని అంత మొందించాలని శ్రీశైలం నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో భవిషత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించామన్నారు. అభివృద్ధి అంటూ జరిగిందంటే ఒక్క టిడిపి హాయంలోనే అని, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు, పొదుపు మహిళలకు చేయూతనందించి ఆర్థిక బలోపేతం చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అన్యాయం చేసిందని, ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచి ముప్పు తిప్పలు పెడుతున్నారని అన్నారు. అరాచక పాలనతో ప్రజలను ఇబ్బందులు పడుతున్నారని, రాక్షస పాలన సాగిస్తున్న వైసిపికి బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలని టిడిపిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం వైకాపా లక్ష్యం

★ సచివాలయ వ్యవస్థతో గాంధీ కలలకు సాకారం

★ పునరావాసులకు త్వరలో పట్టాలు పంపిణీ

★ ఎమ్మెల్యే ఎర్రకోట

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నందవరం):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక వైకాపా ప్రభుత్వం గ్రామస్వరాజ్యం పై ప్రత్యేకదృష్టిపెట్టి గాంది కలల సకారానికి గాను సచివాలయ వ్యవస్థతో పాలన అందిస్తుందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నందవరం మండలం నదికైరవాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయ భవనం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ దశరథరామయ్య అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నారేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం, విద్య, వైద్యం అంటూ పాటుపడుతూ ప్రతి ఇంట ఆర్థిక బరోసాను కల్పించార న్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేసి ఇచ్చిన మాటకు కట్టుబడిగా డ్వాక్రా రుణాలు మాఫీ చేసిన ఘనత మన జగనన్నకే దక్కుతుందన్నారు. నందవరం మండలంలో రైతులను ఆదుకునేందుకు గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలు సాదించడం జరిగిందన్నారు. మంత్రాలయం భక్తులకు తెలంగాణా ప్రాంతం చేరువ చేసే నాగులదిన్నె వంతెన నిర్మాణం పూర్తిచేసి రాకపోకలతో బందాలు, బందుత్వాలు కలపిన ఘణత మన జగనన్నకే దక్కుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట

2009 వరదల్లో సర్వం కోల్పోయిన నిరాశ్రయులకు ఇంటి స్థలాలు అందిచే చర్యలు తీసుకున్నాం అని త్వరలో నదికైరవాడి వరద బాదితులకు పట్టాలు అందించడం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం పాలకుల మాదిరిగా మాటలు చెప్పి మోసం చేయ్యలేదన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత మన వైకాపా ప్రభుత్వానిదేఅన్నారు. ఈ ప్రాంతం ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది వైఎస్ కుటుంబం వల్లనే అన్నారు. మంత్రాలయం వెళ్లే రహదారి విస్తరణ చేపట్టి నదీతీర గ్రామాలకు ఇబ్బందులు లేకుండా చెయ్యడం జరిగిందన్నారు. అనంతరం జగనన్న ఎందుకు రావాలంటే కార్యక్రమంలో బాగంగా పార్టీ జెండాను ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మ, మండల పార్టీ కన్వినర్ శివారెడ్డిగౌడు, జిల్లా పార్టీ కార్యదర్శి కెఆర్ లక్ష్మికాంతారెడ్డి, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, కృష్ణమూర్తి, పిఆర్ డిఈ చంద్రశేఖర్, ఏఈ జయ్యన్న, ఈఓపిఆర్‌డి ఈశ్వరయ్య మండల కన్వినర్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# అభయగిరి మెర్సి హోం సందర్శన

**కర్నూలులీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని అభయగిరి మెర్సీ హోంను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకటనాగశ్రీనివాసరావు సందర్శించారు. అక్కడున్న ఎయిడ్స్ బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. అక్కడ వారికి అందించే వసతి, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం షిరిడీసాయి వృద్ధాశ్రమంను సందర్శించారు. ఆశ్రమ నిర్వహకులతో మాట్లాడారు.



పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# వైద్యం అంటే గుర్తుకు వచ్చే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్

## – ఎమ్మెల్యే ఆర్థర్



రోగులకు విశ్రాంతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** వైద్యం అంటే గుర్తుకు వచ్చే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. మిడ్తూరు మండల కేంద్రంలోని స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్ నందు శుక్రవారం అభివృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాస్పటల్ చైర్మెన్ ఎమ్మెల్యే తొరుగు ఆర్థర్ హాజరయ్యారు. ముందుగా వైద్యశాలలోని పరిశుభ్రతపై ఆరా తీశారు. అనంతరం రోగుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గది నూతనంగా రూ. 50 లక్షలతో ల్యాబ్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. క్యాజువాలిటికి ఎంత మంది రోగులు వస్తున్నారని, రోజుకు ఎన్ని ఓపిలు జరుగుతున్నాయని అక్కడి సిబ్బందిని ఆరా తీశారు. ల్యాబ్‌లో పరికరాలను పరిశీలించారు. సదుపాయాలపై రోగులను ఎమ్మెల్యే ఆర్థర్ అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలో ఒక్క డాక్టర్ మాత్రమే ఉండేవారని నేను ఎమ్మెల్యే అయ్యాక వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి స్పెషలైజేషన్ చేసిన డాక్టర్లను నియమించానన్నారు. వైద్యం చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రలతో ప్రభుత్వ ఆసుపత్రులు పోటీ పడాలని డాక్టర్లకు ప్రత్యేకంగా సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సాధారణ డెవలవరీ అయ్యేలా చొరవ తీసుకోవాలని గైనకాలజిస్టులకు సూచించారు. అనంతరం ఆసుపత్రి చీఫ్ డాక్టర్ చలపతి మాట్లాడుతూ సాధారణ ప్రసవాలను ఎక్కువగా చేశామని, ప్రజల ఆరోగ్యం కోసం చాలా మార్పులు తెచ్చామన్నారు. ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రుల కంటే దాదాపు 250 సాధారణ ప్రసవాలు చేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని హార్ట్ స్ట్రోక్ రాకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లలో గుండె వ్యాధికి సంబంధించిన ఇంజక్షన్స్ రూ. 40 వేల విలువ చేస్తాయని, అవి ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. దాదాపు రూ. 40 లక్షల నుంచి రూ. 50 లక్షలతో రోగులకు సంబంధించి అత్యాధునిక పరికారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తీర్చిదిద్దామన్నారు. ఎమ్మెల్యే ఆర్థర్ గత సంవత్సరం వచ్చినప్పుడు కంటే అభివృద్ధి బాగా జరిగిందని, వైద్య సేవలు గతంలో కంటే మెరుగ్గా ఉన్నాయని, ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిఎన్ఎస్‌రెడ్డి, తహశీల్దార్ ప్రకాశ్‌బాబు, ఎస్సై జగన్మోహన్, రాష్ట్ర కిసాన్ సంఘ ఉపాధ్యక్షులు వంగాల సిద్దారెడ్డి, వైద్యులు భరత్‌కుమార్, మధు నాయక్, డా. శారదా, వంశీకృష్ణ , వీణ, ల్యాబ్ టెక్నీషియన్స్ సత్యనారాయణ, స్టాఫ్ నర్స్ ముర్తుజావలి, వైఎస్సార్‌సీపీ నాయకులు నడిపి నాగన్న, సీతారాముడు, హిదాయతుల్లా, పుల్లన్న, చంద్రశేఖర్‌రెడ్డి, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట

## – సచివాలయాలతో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## – ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేశారని, గ్రామ స్థాయిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని శభాష్‌పురం గ్రామ పంచాయతీలో రూ.80లోలతో చేపట్టిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లీనిక్ సెంటర్, సిమెంట్ రోడ్లను ఆమె ప్రారంభించారు. సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, సర్పంచ్ సలహా దారుడు గూటిపల్లి రవి, ఎంపీటీసీ రామాంజ నమ్మ, సర్పంచ్ పుష్పావతమ్మ, స్థానిక వైసీపీ నాయకులు జయరాముడు, రాఘవరెడ్డి, గుట్టు పల్లి లక్ష్మన్న, నరసింహయ్య, రంగస్వామి, దిగివచింతల కొండ సురేంద్రలు ఎమ్మెల్యేశ్రీదేవమ్మను గజమాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. అలాగే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వైకాపా జెండా, సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. వైకాపా మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ వైఎస్సార్‌జలకళ పథకం కింద 103మంది రైతుల పొలాల్లో ఉచితంగా బోర్లు వేసి, 35మంది రైతులకు విద్యుత్ మోటార్లను పంపిణీ చేయడం జరిగిం దన్నారు. చరిత్రలో కూడా ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి ప్రగతి పట్టాలపై దూసుకెళ్తుంద న్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి, ఎంపీడీవో సావిత్రి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్‌పద్మావతి, ఇంజనీర్లు వెంకటేశ్వర్లు, హనుమంతు, ఈవోఆర్డీ తిరుపాల్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి కార్తీక్ రంగనాథ్, వీఆర్వో రామాంజనేయులు, హెల్త్ కార్యదర్శి దేవి, ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్, వైసీపీ నాయ కులు హుసేనీ, చాంద్‌బాష, మల్లికార్జునరెడ్డి, నాగప్ప, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, నాగ భూషణ్‌రెడ్డి, మనేంద్ర, ఉమామహేశ్వరరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అట్లా బసిరెడ్డి, రంగనాథ్‌రెడ్డి, జొన్నగిరి రఘు, రాంపురం గోవిందరాజులు, సయ్యద్‌హుసేన్, రంగారెడ్డి, మారెళ్ళ సుధాకర్‌రెడ్డి, లంకాయపల్లె హనుమంతరెడ్డి, బొల్లవానిపల్లె వెంకటేశ్వరరెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్‌రెడ్డిర పెండేకల్లు మద్దిలేటి, చెన్నంపల్లి రంజాన్, జొన్నగిరి దివాకర్, సుధాకర్, సత్తప్ప, రామునాయక్ పాల్గొన్నారు.



హెల్త్ క్లీనిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# కరీంబాగ్‌లో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి బీసీ ఇందిరమ్మ బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె కరీంబాగ్ కాలనీకి చేరుకోగానే కాలనీ మహిళలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బీసీ ఇందిరమ్మ ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతులను నిట్టనిలువునా ముంచిందని గతంలో ఎలా అభివృద్ధి జరిగిందో ప్రస్తుత ప్రభుత్వంలో ఏ అభివృద్ధి జరిగిందో గమనించాలని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని కోరారు.

# మహిళా కబడ్డీ పోటీలలో విజయనగరం జట్టు ప్రథమ స్థానం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీలలో విజయనగరం జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ స్థానంలో నిలిచిన విజయనగరం జట్టుకు స్థానిక నాయకులు ఎర్ర కోట జగన్మోహన్రెడ్డి షీల్డ్, ప్రశంసాపత్రం అందజేశారు. ద్వితీయ స్థానంలో శ్రీకాకుళం జట్టునిలిచింది. మూడో బహుమతిని గుంటూరు, విశాఖ పట్టణం గెలుచుకున్నాయి. గత నెల 29 నుంచి డిశంబరు 1వ తేది వరకు మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు రాష్ట్ర స్థాయి 70వ సీనియర్ మహిళా కబడ్డీ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. ఈపోటీలను స్వర్గీయ మేకల పెద్దరంగస్వామి స్మారకార్థం నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలో లోని 13 జిల్లాల నుంచి 180 మ ఉంది క్రీడాకారులు హజరయ్యారు అలాగే 50 మంది నిర్వాహకులు పాల్గొన్నారు. 13 జిల్లాల క్రీడాకారుల మధ్య కబడ్డీ పోటీ రసవత్తరంగా హెూరాహెూరిగాసాగింది. ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు డిశంబరు 10 పంజాబ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ రాష్ట్రస్థాయిపోటీలను కర్నూలు జిల్లాకబడ్డీ అసోషియేషన్, ఆంధ్రకబడ్డీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా నిర్వహించారు. పోటీల నిర్వాహకులు కుబేర్ నాయ డు జాకీర్ ఉస్సేన్, మాజీ కోఆప్షన్ సభ్యులు బందేనవాజ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో ఉపాధ్యాక్షుడు భాస్కర్రెడ్డి, రామన్, దేవేంద్ర, ఇస్మాయిల్, సీనియ సర్ కబడ్డీ క్రీడాకారుల పాల్గొన్నారు.



ప్రథమస్థానంలో నిలిచి విజయనగరం జట్టుకు షీల్డు అందజేస్తున్న దృశ్యం

**జాతీయకబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే:** రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రాష్ట్ర కబడ్డీ పోటీలలో ప్రతిభ కనపరచిన వారిని నిర్వాహకులు, సెలెక్షన్ కమిటి సభ్యులు గాయిత్రి, సుబ్బరాజు, ముసలినాయుడు 16 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. తిరుపతమ్మ(కృష్ణా), గౌరి (విశాఖపట్టణం), రామలక్ష్మి(విజయనగరం), సంధ్య (శ్రీకాకుళం), సోని (చిత్తూరు), భువన (విజయనగరం), వరలక్ష్మి (గు ఉంటూరు). హసీనా (శ్రీకాకుళం) కవిత (కర్నూలు) రామలకి (విశాఖపటణం) శ్రావణి ( శ్రీకాకుళం) రేవతి (కర్నూలు), తివేణి (గుంటూరు), హరిత (శ్రీకాకుళం), నందిని. (ప్రకాశం), తన్వి నాయుడు(కృష్ణా)లను ఎంపిక చేశారు. వీరు ఈ నెల 10న పంజాబ్ లో జరిగే జాతీయ క్రీడలలో ఏపీ తరుపున ఆడనున్నారు.

# మెడికల్ ఎమర్జెన్సీ ఎక్విప్‌మెంట్ విరాళం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వైద్యపరికరాల కోసం గుంతకల్లుకు చెందిన ఉషారాణి రూ.లక్ష విలువ చేసే పరికరాలను ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డికి రూ.లక్ష విలువ చేసే మెడికల్ ఎమర్జెర్సీ ఎక్విప్‌మెంట్‌ను అందజేశారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతో మంది పేదలకు మెరుగైన సేవలు పొందుతున్నారని కొనియాడారు. ఉషారాణి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సుధాకర్, డాక్టర్లు రాజశేఖర్, శ్రీరాములు, లక్ష్మిభాయి, విద్యాసాగర్, దమం శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఎక్విప్‌మెంట్‌ను అందజేస్తున్న దృశ్యం

# ప్రజల సంతోషమే సిఎం జగన్ లక్ష్యం



మాట్లాడుతున్న ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు

**డోన్, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర ప్రజల సంతోషం, సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని పథకాలైనా అమలు చేయడం జరుగుతుందని, ప్రజలే వైయస్ఆర్ పార్టీకి దేవుళ్ళని, అందుకోసమే నేడు గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలనే కాకుండా, చెప్పని హామీలను కూడా అమలు చేసిన ఖ్యాతి సిఎం జగన్‌కే సాధ్యమైందని ఏపిమీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని యు.కొత్తపల్లె గ్రామంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్‌ల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ టి.రామచంద్రుడులు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు మాట్లాడుతూ సంక్షేమ ప్రధాతగా, ప్రజల పక్షపాతిగి సిఎం జగన్ చరిత్రలో ప్రజల గుండెల్లో నిలిపిపోతారని, నేడు ఏపి రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందంటే ఒక్క సిఎం జగన్ పరిపాలనకే సాధ్యపడిందన్నారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గంలో ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పాలనలో అభివృద్ధికి చిరునామాగా నియోజకవర్గం నిలుస్తుందని, రాష్ట్రంతోపాటు, ఇతర రాష్ట్రాలు కూడా డోన్ జరిగిన, జరుగుతున్న అభివృద్ధి గురించి చర్చించుకోవడం గర్వకారణమన్నారు. కావున రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని అభివృద్ధి మరింత బాసటగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి జయరాం, గ్రామ ప్రజలు, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## బాబుతోనే భవిష్యత్తు సాధ్యం

**– మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి**

**మిద్తూరు, మేజర్‌న్యూస్ :** మిద్తూరు మండల కేంద్రంలో బాబు భవిష్యత్ గ్యారెంటీని హనుమాన్ వీధిలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు భవిష్యత్‌కు గ్యారెంటీ బాబుతోనే సాధ్యమన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా ఇబ్బంది పెడుతుందో వారిని చూస్తున్నామన్నారు. జగన్ సైకో పాలన ఒక్క అవకాశమని చెప్పి రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టారని, రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నామని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మిని మ్యానిఫెస్టో గురించి ఇంటింటికి తిరుగుతూ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ బాష , సుభాన్ బాష , డీలర్ లక్ష్మినారాయణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేపల పెంపకం ద్వారా అధిక లాభాలు..పత్తికొండ కంగాటి శ్రీదేవమ్మ



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** చేపల పెంపకం ద్వారా అధిక లాభాలను అర్జించవచ్చునని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మండల పరిధిలోని పెనుమాడ చెరువులో ఏపిఐఐఏటిపి పథరం కింద 100శాతం రాయితీతో 24వేల చేప పిల్లలను ఎమ్మెల్యే నీటిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కంగాటి వెంకట రామిరెడ్డి,జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణీ,తహశీల్దార్ రాజేశ్వరీ,మత్యశాఖ డిడి శ్యామలమ్మ,క్రిష్ణగిరి సొసైటీ చైర్మెన్ బ్రహ్మనందరెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు, కటారుకొండ మాధవరావు,కంబాలపాడు క్రిష్ణమూర్తి,ఎస్.డి.ఓ సి.చంద్రయ్య,మత్యశాఖ సిబ్బంది ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోండి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో డిసెంబర్ నెల 2,3 తేదిలలో జరిగే స్పెషల్ డ్రైవ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహయ ఓటరు నమోదు అధికారి మండల తాహశీల్దారు వీరేంద్ర గౌడు తెలిపారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ – 2024లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెద్దకడుబూ రు మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో బిఎల్యోలను. సూపర్ వైజర్ అధికారులు అందుబాటులో ఉండి 1.1.2024. తేది లలోపు ఉండే 18, 19 సంవత్సరాల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదు ఓటరు కార్డు నందు పేరు చిరునామా, లింగము మొదలగు వాటిని ఏవైనా తప్పులు ఉన్న యెడల వాటిని సరి చేసుకోవడానికి అవకాశం కల్పస్తుందని అయన తెలిపారు. పెద్దకడబూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సంక్షేమం కోసం మళ్లీ జగనే కావాలి

**వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర రెడ్డి**



**పాములపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమం సజావుగా సాగాలంటే అందరికీ మెరుగైన సేవలు అందించాలంటే మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కి జగన్ కావాలి అని వైసిపి పాములపాడు మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి అన్నారు రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అని కార్యక్రమం శుక్రవారం వానాల ,వెంపెంట గ్రామంలో నిర్వహించారు. గ్రామాలలో ఏర్పాటువైసీపీజెండాలనురామలింగేశ్వర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ టిఎన్ఆర్ నాగరాజులు ఎగురవేశారు ఇంటింటికి తిరుగుతూ వైసిపి మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు సంక్షేమ పథకాలు మనకు ఉండాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు కార్యక్రమంలో వైసిపి నాయకులు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, జబ్బార్, చరణ్, చౌడయ్య, దర్గయ్య,మహానంది రెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ రమణారెడ్డి, ఓబాన్న,గౌడ్, మున్నా, పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరులను దర్శించుకున్న బీసీ ఇందిరమ్మ



అయ్యప్ప భక్తులతో బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ శుక్రవారంనాడు ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వరులను దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురాగ్యాలతో పాడిపంటలతో సస్యశామలంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట అయ్యప్ప దీక్ష స్వీకరించిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# వింతవ్యాధితో మూగజీవాలు విలవిల



వింత వ్యాధితో విలవిల లాడుతున్న దూడ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వింత వ్యాధిసోకడంతో మూగజీవాలు విలవిల లాడుతున్నాయి. వమాగజీవాలన చర్మంకు రంధ్రాలు పడి అందులోనుంచి రక్తం చీము కారుతుంది. దీంతో రంధ్రాలు పడిన చోట ఈగల, దోమలు వాలడంతో గాయం మరింత పెద్దదిగా మారుతుంది. ఈ వ్యాధి ఎక్కువుగా ఆవులకు మరియూ దూడలకు సోకుతుంది. గ్రామంలోని పలు వీదుల్లో వింత రోగం సోకిన ఆవులు తిరుగుతుండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేసు న్నారు. అలాగే పందులకు కూడా మరో వింత రోగం సోకింది. గ్రామంలో ని పందులు పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. దీంతో వాటి పెంపకదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యులు, పంచాయతి సిబ్బంది తగు చర్యలు తీసుకొని వాటిని అందులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సూర్య



# బడిఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలి

## – సర్వే, బాల కార్మికుల నిర్మూలనపై సమీక్ష

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బడిఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే, బాల కార్మికుల నిర్మూలనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈసమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బషీరున్నీసా బేగం, జిల్లా కో ఆర్డినేటర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ఎన్‌జీఓలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే పూర్తయిన నేపథ్యంలో పాఠశాలల్లో చేరి పాఠశాలలకు గైర్హాజరైన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించడంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు గ్రూపులుగా ఏర్పడి గుర్తించిన పిల్లలందరిని తిరిగి పాఠశాలల్లో ఖచ్చితంగా చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేశామని ఆ బృందాలు గైర్హాజరైన పిల్లల ఇళ్ళకు వెళ్లి తల్లిదండ్రులను ప్రోత్సహించి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నుంచి జిల్లా అధికారుల బృందం మండలాల్లో పర్యటించి గైర్హాజరైన పిల్లలను పాఠశాలల్లో చేర్పించే విషయంపై పరిశీలిస్తారన్నారు. చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అలాంటి సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు.



బాల కార్మికుల నిర్మూలనపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని, కమిషనర్ బషీరున్నీసా, డీఈఓ సుధాకర్‌రెడ్డి



హాజరైన అధికారులు

# గంగపుత్రులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటాం

## – టీటీడీ సభ్యులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** గంగపుత్రులకు తోడుగా ఉంటామని గంగపుత్రులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటామని టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుంగభద్రనదీ తీరం వద్ద కొలువు దీరిన గంగమ్మ దేవాలయం కలశ ప్రతిష్టాపన కార్యక్రమానికి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం తరుపున ఆయనకు ఘనస్వాగతం పలికారు. గంగమ్మతల్లి పాదాలకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. టీటీడీ సభ్యుల సమక్షంలో గంగమ్మ దేవాలయంకు మఠం తరుపున రూ.లక్ష విరాళాన్ని మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఇంచార్జీ విశ్వనాథ్‌రెడ్డి, పిఆర్ఓ ఐపి నరసింహా, శ్రీపతాచార్, అనంతస్వామి, సర్పంచు భీమయ్య, బొంబాయి శివ, తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మఠం పీఠాధిపతి

## సర్పంచుల సమర శంఖారావంను

# జయప్రదం చేయండి



శంఖారావం కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 15న కడపలో జరిగే సర్పంచుల శంఖారావంను జయప్రదం చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన కోడుమూరు హేమాద్రిరెడ్డి కాంప్లెక్స్‌లో సర్పంచుల సమావేశం నిర్వహంచారు. ఈ సమావేశానికి సర్పంచ్ భాగ్యరత్నమ్మ, మాజీ సర్పంచ్ సీబీ లతమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుతువం విడుదల చేసిన పంచాయతీరాజ్ నిధులను గ్రామ పంచాయతీలకు కేటాయించకుండా రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వాడుకుందన్నారు. జగన్ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం కారణంగా రాష్ట్రంలోని సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడానికి నిధుల కొరత ఏర్పడిందన్నారు. ఈ రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు దేశంలో ఏ సర్పంచులు ఎదుర్కొవడం లేదన్నారు. అందు వల్లనే రాష్ట్రంలోని కడప, కాకినాడ, శ్రీకాకుళం, చిత్తూరులలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాటిలో భాగంగానే ఈ నెల 15న కడపలో జరిగే సమావేశంలో పార్టీలకు అతీతంగా సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ మధుసూధన్‌రెడ్డి, నాగలాపురం సర్పంచ్ నయోమి, వేంకటగిరి, ఎంపీటీసీ, వార్డుమెంబర్లు సోమేష్, మౌళి, రామచంద్రుడుయాదవ్, వీరేష్, నరేంద్ర, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంధ్రయ్య పాల్గొన్నారు.

# అతీనా విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి 31వ జాతీయ బాలల విజ్ఞాన సమ్మేళనంలో నగరానికి చెందిన అతీనా పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు కౌశిక్‌రెడ్డి, గీతామధూరి ప్రదర్శించిన మ్యాజికల్ వీల్ చైర్ ప్రాజెక్టు జాతీయ స్థాయి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ఎస్‌సి.అనూప్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కెబి.జ్యోతి పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులు

# శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.56 కోట్లు



**మంత్రాలయం, మేజరున్యూస్ :** మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో భక్తులు స్వామివారి హుండికి సమర్పించిన నగదు ఆదాయం రు 2,56,40,000. మహిళలచే చిల్లర నాణెముల లెక్కింపు కొనసాగుతోంది. నాణెముల లెక్కింపు రేపటి వరకు కొనసాగే అవకాశాలున్నాయి. ఈ మేరకు నెల రోజుల్లో శ్రీమఠం హుండీకి సమర్పించిన డబ్బు లెక్కింపును శ్రీమఠం ఏఏఓ, మేనేజర్లు పర్యవేక్షించారు.

# 3న ఆర్యవైశ్య వన భోజన కార్యక్రమం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈ నెల 3వతేదీ ఆదివార ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డోన్ రోడ్డులోని గాయత్రి గోశాలలో వన భోజనం మహోత్సవం ఉంటుందని తెలిపారు. ఆదివారం 10గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. 10వేలమంది ఆర్యవైశ్యులకు అవసరమైన భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక సౌకరాయలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటలు, పాటలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి హాజరయ్యే వారి కోసం సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. కర్నూలు నగరంలోని వన్‌టౌన్, కొండారెడ్డి బురుజు, రాజ్‌విహార్ సెంటర్, సీక్యాంపు సెంటర్, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల నుంచి ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందన్నారు అలాగే గాయత్రి గోశాల నుంచి కూడా తిరిగి ఆయా ప్రాంతాకలు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమానికి టీజీ భరత్ ఆర్థికంగా, ఇతర అన్ని విధాలుగా సహకరిస్తున్నారని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య కులపెద్దలు, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహకులు తెలిపారు.

## ఎవరెన్ని విమర్శలు చేసినా

# ప్రజలకు ఒకటిన్నర సెంటు స్థలం ఇచ్చి తీరుతాం...

## డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** అధికార పార్టీ నాయకులు ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసినా, వందకు వంద శాతం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఒకటిన్నర సెంటు స్థలం ఇచ్చి తీరుతామని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. బాబుష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని బీసి కాలనీలో నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ధర్మరం మన్నె సుబ్బారెడ్డితోపాటు డోన్ నియోజకవర్గ పరిశీలకులు కమతం కాటమయ్య, సీనియర్ నాయకులు వై.నాగేశ్వరరావుయాదవ్, ఆర్‌ఈ.రాఘవేంద్రలను స్థానిక టిడిపి నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు గతంలో చెప్పిన మోసపూరిత మాటలను నమ్మి నేడు నాలుగున్నర సంవత్సర కాలంగా ఇబ్బందులు పడ్డారన్న సంగతి గుర్తుచేశారు. అదే మాదిరిగా మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి, ప్రజలను మభ్యపెట్టేందుకు దొంగహామీలిస్తున్నారని, ప్రతిపక్ష టిడిపిపై ప్రజలలో విషం కక్కుతున్నారని, వారి దారికి అడ్డం వచ్చినా, వారి అవినీతిని అడ్డుకున్న టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం తప్పా వారు ప్రజలకు మేలు చేసిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గ ప్రజలకు నేను చెప్పినట్టుగానే 2024 ఎన్నికలలో రాష్ట్రంలో, ఇటు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తాను చెప్పినట్టుగా నియోజకవర్గ ప్రజలకు ఇస్తానన్న ఒకటిన్నర సెంటు స్థలం ఇచ్చి తీరుతామని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురళీకృష్ణగౌడ్, మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు భూశెట్టి చిన్నసుంకయ్య, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మెట్టుపల్లె సుదర్శన్, గద్దం అంకిరెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, గండికోట పెద్దరామాంజినేయులు, కోదండరామయ్యయాదవ్, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌గుప్తా, కొంగనపల్లె మధు, దనం మధు, పూజారి శివకుమార్, మౌళాలిరెడ్డి, బ్యాంక్ శీను, పుల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, జక్కిరెడ్డి వెంకటరామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు